

తెలంగాణ చౌక్: సిరిసిల్లలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పెద్ద బతుకమ్మ



తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో విద్యార్థినులు



కోనరావుపేట మండలం మామిడిపల్లి ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మలతో చిన్నారులు



రుద్రంగి కేజీబీవీలో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



వేములవాడ టౌన్: హంసిని డీజీ హైస్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థులు

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

జిల్లా వ్యాప్తంగా గురువారం పలు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. నేటి నుంచి ప్రభుత్వం 10 రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఘనంగా సంబురాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడి పాడారు. కోలాటం, దాండియా, బతుకమ్మ పాటలతో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అనంతరం అందంగా, ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ అని ఉపాధ్యాయులు, విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

*- రాజన్న సిరిసిల్ల నెట్‌వర్క్, అక్టోబర్ 12*



వేములవాడ టౌన్: బతుకమ్మతో కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులు



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీనికేతన్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



సిరిసిల్ల రూరల్: శుభోదయ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ఉపాధ్యాయులు



వేములవాడ టౌన్: కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



ముస్తాబాద్ మండలం ఆవునూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



వేములవాడ రూరల్: అగ్రహారం డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో అధ్యాపకులు



చందుర్తి: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



గంభీరావుపేట: కేజీ టూ పీజీ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న డిగ్రీ అధ్యాపకులు, విద్యార్థులు



తెలంగాణ చౌక్: సిరిసిల్లలోని కుమార్ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మలతో చిన్నారులు

## వరి కోతలు షురూ

కోనరావుపేట, అక్టోబర్ 12: మండల వ్యాప్తంగా వానకాలం సాగుచేసిన వరి పంటలు కోత దశకు చేరుకోగా రైతులు కోతలు ప్రారంభించారు. సకాలంలో నాట్లు వేయడంతో పాటుగా వర్షాలు సమృద్ధిగా కురియడంతో పంటలు కళకళలాడుతున్నాయి. వరి పంటలు కోత దశలో సిద్ధంగా ఉండగా రైతులు యంత్రాల సాయంతో వరి కోతలను కోయడంలో నిమగ్నమయ్యారు.



మామిడిపల్లిలో వరి పంటను కోస్తున్న హార్వెస్టర్

## సాగు చేసి.. సొంతంగా అమ్మి..

- గంభీరావుపేట మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్ అమ్మకాలు
- కిలోకు రూ. 200 చొప్పన విక్రయించిన రైతు

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన వీరవేని బాలయ్య అనే రైతు తనకున్న 25గుంటల భూమిలో కొత్త రకం పంటలు పండించాలని భావించాడు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నుంచి తైవాన్ పింక్ జాతికి చెందిన మూడు వేల డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు తీసుకొచ్చి సాగుచేశాడు. ప్రస్తుతం పంట చేతికొందింది. తాను సాగుచేసిన పంటను దళారులకు విక్రయించకుండా నేరుగా అమ్మాలని అనుకున్నాడు. గురువారం గంభీరావుపేట మార్కెట్‌లో కిలోకు రూ.200చొప్పున విక్రయించాడు. ప్రతిరోజూ 10 నుంచి 20కిలోల డ్రాగన్ ఫ్రూట్‌ను విక్రయిస్తున్నట్లు రైతు బాలయ్య సంతోషంగా చెప్పాడు.

*– సిరిసిల్ల, అక్టోబర్ 12*



గంభీరావుపేట మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్స్ విక్రయిస్తున్న వీరవేని బాలయ్య

## బీఆర్‌ఎస్ నేతకు పరామర్శ

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 12: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరుకు చెందిన బీఆర్‌ఎస్ నేత లడ్డుబాయి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో గురువారం 7వవార్డు కౌన్సిలర్ భూక్య రెడ్యానాయక్ లడ్డుబాయిని పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ బెజ్జారం నారాయణగౌడ్, కొంపెల్లి మహేశ్, గౌతం, ఏలప్ప, నాయకులు, తదితరులు ఉన్నారు.